కర్నూలు । నంద్యాల
వార్త
19 డిసెంబర్ 2025 శుక్రవారం పేజీలు 4

# సామాన్యులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వండి : ఎమ్మెల్యే కోట్ల

**బేతంచెర్ల డిసెంబర్ 18 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి ముక్కోటి ఏకాదశి బ్రహ్మోత్సవాల్లో సామాన్య భక్తులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డోన్ ఎంఎల్ఏ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అధికారులకు సూచించారు. గురువారం దేవస్థానం నందు స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఈనెల 28 నుండి 31 వరకు జరిగే ముక్కోటి ఏకాదశి ఉత్సవాల పై ఉప కమిషనర్ మరియు ఈవో రామాంజనేయులు అధ్యక్షతన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని అన్ని శాఖల సమన్వయముతో



ఉత్సవాలను వైభవోపేతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. భక్తులకు మౌలిక వసతులతో పాటు భద్రత విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు వీఐపీలకన్న సామాన్య భక్తులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు అనంతరం అధికారులు నాయకులతో కలిసి ఉత్సవాల గోడపత్రికలను విడుదల చేయడం జరిగింది ఆయా కార్యక్రమాల్లో ఆర్డీవో నరసింహులు ఎంపీడీవో ఫజల్ రహమాన్ ఇతర అధికారులు టిడిపి మండల కన్వీనర్ ఎల్లనాగయ్య ఇతర నాయకులు భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

## జలజీవన్ విషన్ పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే -కేఈ

**పత్తికొండ,డిసెంబరు 18,ప్రభాతవార్త:** నియోజకవర్గ మైన పత్తికొండ పట్టణంలో ప్రజలు త్రాగునీటి కోసం పడుతున్న ఇబ్బందులను పరిష్కారించేందుకు ఇకపై రోజు విడిచి రోజు ప్రతి ఇంటికి త్రాగునీరు ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం కొత్తపల్లి రిజ్వాయర్ నుండి రూ.3 కోట్లతో జలజీవన్ మిషన్ కింద త్రాగునీరు పథకాన్ని నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ బటన్ నొక్కి గురువారం ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రజలు ఇబ్బందులు పడకండా త్రాగునీటి సౌకర్యం కల్పించామని, గతంలో 2014లో అప్పటి టిడిపి ప్రభుత్వం కొత్తపల్లి దగ్గర ఫిల్టర్ బెడ్లును ఏర్పాటు చేసిందని కానీ గత ప్రభుత్వం వాటిని మార్చకుండా కనీసం ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని సర్వీస్ కూడా చేయకుండా అలాగే నీటిని కొళాయిలకు వదిలారని దీంతో ప్రజలు ఆనారోగ్యానికి గురి కావడం జరిగిందన్నారు. అలాగే ఏళ్ళ తరబడి ఆయకట్టును వదిలేసిన రైతులు నేడు ఆయుకట్టలను సాగు చేసుకుంటున్నారని, దీనికి కూటమి ప్రభుత్వం చెరువులను నీటితో నింపడంతో గ్రౌండ్ వాటర్ పెరిగి బోర్ల ద్వారా మరియు చెరువు ఆయుకట్టు ద్వారా రైతులు పంటలను సాగు చేసుకుంటున్నారని అందుకు కూటిమి ప్రభుత్వం చేసిన కృషి అన్నారు. అలాగే పత్తికొండ ప్రజలకు త్వరలో కుటుంబంతో ఆహ్లాదకరంగా గడిపేందుకు పార్కులు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ముదీపిక, టిడిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# శాంతి భద్రతలపై.. కొనసాగుతోన్న.. సమీక్ష..!



**కర్నూలు డిసెంబర్ 18 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో రౌడీల కట్టడి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, మతపరమైన గొడవలు వంటి అంశాలపై చర్చ రౌడీల పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని సూచించిన సీఎం చంద్రబాబు. అసంబద్ధంగా చలాన్లు వేయొద్దు. ప్రజల్ని ఇబ్బందులు పెట్టవద్దు రౌడీలు అనే వారు రాష్ట్రంలో ఉండేందుకు వీల్లేదు.. నోటోరియస్ రౌడీలను రాష్ట్ర బహిష్కరణ చేద్దాం. రౌడీల విషయంలో కఠినంగా ఉండాల్సిందే. అప్పుడే పరిస్థితి నియంత్రణలోకి వస్తుంది శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తే రాష్ట్ర బహిష్కరణే జిల్లాల్లో ప్రొఫెషనల్ రౌడీలను గుర్తించి హెచ్చరించండి.లొంగకపోతే పీడీ యాక్టుతో రాష్ట్ర బహిష్కరణ చేయండి. నెల్లూరులో లేడీడాన్స్ , గంజాయి వ్యాపారం, అడ్డం వస్తే చంపేయటం లాంటివి ఏమిటి..?

సినిమాల్లోనే ఈ తరహా వ్యవహారాలు ఉంటాయి.శాంతిభద్రతల విషయంలో జీరో టాలరెన్సు సమీక్షలు అనేవి మొక్కుబడి కోసం కాదు. శాంతి భద్రతల విషయంలో సీరియస్సుగానే ఉంటాం. తప్పు చేసిన వాళ్లకి పోలీసు అంటే భయం ఏర్పడేలా చేయాలి... అప్పుడు తప్పులు చేయడానికి వెనుకాడతారు. రాష్ట్రంలో మహిళలపై నేరాలు, రౌడీలు ఉండేందుకు వీల్లేదు. శాంతిభద్రతల విషయంలో రాజీ లేదు నేరాలు చేస్తే పడే శిక్షలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించండి. మహిళా భద్రతా విభాగం ద్వారా సెల్ఫ్ డిఫెన్సుపై ఇంకా మంచి శిక్షణ ఇవ్వండి.ఎస్సీ,ఎస్టీలపై జరుగుతున్న నేరాలు గతేడాదితో పోలిస్తే 22.5 శాతం తగ్గడం మంచి పరిణామం. సున్నిత గ్రామాల్లో నిరంతర తనిఖీ పెంచండి. ఆర్థిక నేరాల విషయంలోనూ పోలీసు శాఖ అప్రమత్తంగా ఉండాలి. సైబర్ క్రైమ్ విషయంలో అన్ని జిల్లాల్లో సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేయండి. ఫోరెన్సిక్ రంగంలో ఆల్ ఇండియా ప్రమాణాల ప్రకారం మన వద్ద కార్యాచరణ ఉండాలి తీరప్రాంత భద్ర తకు బోట్స్ తక్షణం కొనుగోలు చేయండి. డ్రోన్ల విని యోగం కూడా బాగా పెరగాలి. ఆర్టీజీఎస్ విభాగంతో అనుసం ధానం కావాలి. ఎమర్జెన్సీ రెస్పాన్స్ సిస్టం 15 నిముషాల్లోపుగా బాధితుల్ని చేరేలా ఉండాలి. ప్రతీ రహదారి ప్రమాదంపైనా సమీక్షించండి. బ్లాక్ స్పాట్స్ కరెక్షన్ జరగాలి. టాప్ 3 నేరాలను నియంత్రించిన బెస్ట్ ప్రాక్టీసెస్ ను వచ్చే కాన్ఫరెన్సులో చర్చిద్దాం. సైబర్ నేరాల ద్వారా జరిగే ఆర్థిక నష్టం పై అధ్య యనం చేయండి.సామాజిక మాధ్యమాల్లో జరిగే దుష్ప్రచారంపై మంత్రుల కమిటీ అధ్యయనం చేయాలి.ఫేక్ ఖాతాలు తయారు చేసి వ్యక్తిత్వ హననానికి పాల్పడే వారిని శిక్షించాలి.



## ఎంఎల్ఎస్ గోడౌన్ తనిఖీ..!

: సరుకుల నిల్వలు, లెక్కలపై క్షుణ్ణ పరిశీలన
: గోదాం పరిశుభ్రత, భద్రత, పారదర్శకతపై.. సూచనలు



**కర్నూలు, డిసెంబర్ 18, ప్రభాతవార్త :** జిల్లాలో ప్రజలకు సరఫరా అవుతున్న నిత్యావసర వస్తువుల నిల్వలు సక్రమంగా ఉండేలా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అన్నారు. గురువారం కర్నూలు నగరంలోని చాణిక్యపురి కాలనీలో ఉన్న పౌరసరఫరాల శాఖ ఎంఎల్ఎస్ పాయింట్ గోదాం కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లు, ఇన్‌వర్డ్-అవుట్‌వర్డ్ వివరాలు, నిల్వల లెక్కలను క్షుణ్ణంగా పరిశీలించారు. గోదాములో నిల్వ ఉన్న ధాన్యం మరియు ఇతర నిత్యావసర సరుకుల భద్రత, నాణ్యత, నిల్వ విధానాలపై గోడౌన్ ఇన్‌చార్జితో చర్చించారు. గోడౌన్ ఆవరణ పరిశుభ్రత, శానిటేషన్ పరిస్థితులు మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందని సూచించారు. గోదాములో ఉన్న చిన్న చిన్న మరమ్మతులను తక్షణమే చేపట్టాలని, స్టాక్ రిజిస్టర్లు రోజువారీగా అప్డేట్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సరుకుల నిల్వలు, పంపిణీ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, ఎటువంటి లోపాలు లేదా వ్యత్యాసాలు తలెత్తకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని గోడౌన్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అసిస్టెంట్ మేనేజర్ నాగమణి తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


## సీఎం చంద్రబాబుకు అవార్డు రావడం.. ఏపీకి గర్వకారణం

: మంత్రి టీజీ భరత్



**కర్నూల్ హాస్పిటల్ డిసెంబర్ 18 ప్రభాతవార్త** సీఎం నారా చంద్రబాబు నాయుడుకు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. సీఎంకు అవార్డు రావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఖిదార్మనికత విశ్వాసాన్ని సృష్టిస్తుంది, విశ్వాసం పెట్టుబడులను ఆకర్షిస్తుంది, పెట్టుబడి ఉద్యోగాలను సృష్టిస్తుందిఖి అని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ కి ఇది గర్వకారణమైన క్షణం అన్నారు. సీఎం చంద్రబాబు బలమైన నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకెళ్తుందన్నారు.

## దేవనకొండ సీఐగా వేణుగోపాల్ బాధ్యతలు స్వీకరణ



**దేవనకొండ, డిసెంబరు 18, ప్రభాతవార్త;** దేవనకొండ సీఐగా వి.వేణుగోపాల్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సైబర్ క్రైమ్ మోసాలు ఎక్కువగా జరుగు తున్నాయని, ప్రజలు సైబర్ క్రైమ్ వల్ల మోసపోకుండా అవగాహన కల్పిస్తామన్నారు. గ్రామాల్లో మట్కా, గుట్కా, క్రికెట్ బెట్టింగ్, బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు. పొద్దుటూరు త్రీటౌన్ సీఐగా పనిచేస్తూ తాను బదిలీపై ఇక్కడికి రావడం జరిగిందన్నారు. ఇక్కడ పని చేస్తున్న సీఐ వంశీనాథ్ పొద్దుటూరు టూటౌన్‌కు బదిలీపై వెళ్లారు.

## గడ్డి మందు కొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి..

: మొక్కజొన్న పంటపై గడ్డి మందు కొట్టడంతో కౌలు రైతుకు దాదాపు పది లక్షల నష్టం..

**పాములపాడు, డిసెంబరు 18, ప్రభాతవార్త;** పాములపాడు మండలం చెలిమిల్ల గ్రామంలో లక్ష్మీనారాయణ అనే రైతు 6.81 సెంట్లు పొలాని కౌలుకు తీసుకొని 4 ఎకరాలు మొక్కజొన్న 2. 81 సెంట్లు మినుము పంటను సాగు చేశారు గ్రామంలోని తెలి యని వ్యక్తులు గడ్డి మందును పొలంపై పిచికారి చేశారు. దాదాపు 7 ఎకరాలకు లక్ష్మీనారాయణ 2 లక్షలు కౌలు చెల్లించి పంటను సాగు చేశాడు పంటకు దాదాపు మూడు లక్షల దాకా పెట్టుబడి పెట్టాడు గడ్డి మందు పిచికారి చేయడంతో పంట పూర్తిగా నష్టం వాటిల్లింది ఈ విషయంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు పిచికారి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని రైతు కోరుతున్నాడు



## అరబిక్ భాషా దినోత్సవం కార్యక్రమంలో.. టీజీ వెంకటేష్

**కర్నూలు సిటీ, డిసెంబర్ 18, ప్రభాతవార్త :** కర్నూలు నగరంలోని ఉస్మానియా కళాశాలలో ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీస్ కౌన్సిల్ చైర్మన్ సయ్యద్ మహమూద్ పీర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అరబిక్ భాషా దినోత్సవం మరియు జాతీయ మైనార్టీ హక్కుల దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఏపీ ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారుక్ షుబ్లీ, జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, ఏపీ ఉర్దూ అకాడమీ కార్యదర్శి షేక్ గౌస్ పీర్, ఏపీ వక్ఫ్ బోర్డు సభ్యులు జాకీర్ అహ్మద్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిని సయ్యద్ సబిహ్ పర్వీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ కర్నూల్ నగరంలో ఎమ్మెల్యేగా ,మంత్రిగా, రాజ్యసభ సభ్యునిగా ముస్లిం మైనార్టీల అభివృద్ధికి తాను ఎంతో కృషి చేశానని చెప్పారు. ఇందులో భాగంగానే నగరంలో ప్రతినెల మే నెల 16వ తేదీ తన పుట్టిన రోజు సందర్భంగా కుల మతాలకు అతీతంగా




దేశంలో ఎవరూ చేయని విధంగా ప్రతి సంవత్సరం సామూహిక వివాహాలు జరిపించడంతోపాటు ఒక్కొక్క జంటకు లక్ష రూపాయల విలువ గల వస్తువులు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఉస్మానియా కళాశాల ఎదురుగా కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో షాదీఖానా నిర్మాణాన్ని చేసినట్లు ఆయన వివరించారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో కర్నూల్ నగరంలో ఉర్దూ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేశానని వివరించారు. రాయలసీమ హక్కుల ఐక్యవేదిక ద్వారా పోరాటం చేయడంతో ఉర్దూ యూనివర్సిటీతో పాటు రాయలసీమ యూనివర్సిటీ కర్నూల్ కు వచ్చిందని ఆయన వివరించారు. అలాగే తాను ఇచ్చిన మార్జిన్ మనీతో ప్రభుత్వం ఉర్దూభవ నిర్మాణాన్ని చేపట్టిందని వివరించారు. దీంతోపాటు బీ.తాండ్రపాడు ఇతర ప్రాంతాలలో కూడా ముస్లిం మైనార్టీల కోసం శాదీఖాన నిర్మాణా లను చేపట్టినట్లు వివరించారు. కర్నూల్ నగరంలో చేపట్టిన ముస్లిం మైనార్టీ కి సంబంధించిన ప్రతి ప్రాజెక్టులో తన కృషి ఉందని ఆయన వివరించారు. కర్నూల్ నగరంలో మతాలు వేరైనా సోదర భావంతో జీవించడం ఇక్కడ..

• వివరాలు 2లో

## కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో.. ఉద్రిక్తత..!

: సెక్యూరిటీ ఉద్యోగాల్లో కోడుమూరు నియోజకవర్గానికి అన్యాయం

**కర్నూలు హాస్పిటల్ డిసెంబర్ 18 ప్రభాతవార్త :** కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆరోపిస్తూ ఆయన అను చరులు సెక్యూరిటీ కార్యాలయాన్ని ముట్టడి చేశారు. ఆసుపత్రిలో సెక్యూరిటీ ఉద్యోగాల విషయంలో కోడుమూరు నియోజకవర్గానికి ప్రాధాన్యత ఇవ్వడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న ఈగల్ హంటర్ సెల్యూషన్స్ సెక్యూరిటీ సంస్థ యాజమాన్యం అందుబాటులో లేకపోవడంతో, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే వద్దకు వచ్చి చర్చలు జరిపి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ, తాను సిఫార్సు చేసిన సెక్యూరిటీ ఉద్యోగాలను ఇవ్వడం లేదని, ఆసుపత్రిలో కోడుమూరు నియోజకవర్గానికి కూడా భాగం ఉందని, తమకు రావాల్సిన ఉద్యోగాలను కేటాయించా లని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు కేవలం ఐదు ఉద్యోగాలే ఇచ్చారని ఆయన తెలిపారు.




## వైద్య కళాశాలల ప్రైవేటీకరణ విధానాన్ని రద్దు చేయాలి

- రోడ్డు దిగ్బంధం చేసిన సీపీఐ నాయకులు
- పోలీసులు, సీపీఐ నాయకుల మధ్య ఘర్షణ



**ఆదోనిటౌన్, డిసెంబరు 18, ప్రభాతవార్త;** చంద్రబాబు ప్రభుత్వం వైద్య కళాశాలల పీపీపీ విధానాన్ని రద్దు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్, విరుపాక్షి, పంపన్నగౌడ్, భాస్కర్‌యాదవ్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.తిమ్మయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పీపీపీ విధానాన్ని రద్దు చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఆదోనిలోని ఆరేకల్ మెడికల్ కళాశాల వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య మాట్లాడుతూ వంద శాతం విద్యను పీపీపీ విధానంలో ప్రైవేటీకరణ చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వం పూనుకోవడం తగదన్నారు. పీపీపీ విధానం వల్ల కేవలం వైద్య విద్యార్థులు నష్టపోవడంతో పాటు సామాన్య ప్రజలు వైద్యం ఉచితంగా చూపుకోవాల్సిన పరిస్థితి ఉండదన్నారు. వైద్య కళాశాలలు రాష్ట్రానికి వస్తే దాని పక్కనే ఒకటి ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటవుతుందన్నారు. దీంతో సామాన్య ప్రజలు వైద్యం అందించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. పీపీపీ విధానం వల్ల పేదలకు విద్యతో పాటు వైద్యం కూడా దూరం చేసే పరిస్థితిని చంద్రబాబు ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. విద్యార్థులు ఒకవైపు లక్షల్లో ఖర్చు పెట్టి ఇంటర్‌తో పాటు నీట్ శిక్షణకు తల్లిదండ్రులు అప్పులు చేయాల్సిన పరిస్థితి



నెలకొందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఉండాల్సిన వైద్య విద్యను లాభాల కేంద్రంగా మార్చే ప్రయత్నం పీపీపీ విధానమన్నారు. ఈ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల నాయకులు చేపట్టిన ధర్నా కారణంగా రోడ్లపై ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. తాలూకా ఎస్ఐ రామాంజనేయులు అక్కడికి చేరుకుని ప్రజా సంఘాల నాయకులతో మాట్లాడారు. వారి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బసాపురం గోపాల్, రమేష్, విజయ్, శ్రీకాంత్, దస్తగిరి, శేఖర్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో బాలికలకు అస్వస్థత

- చాక్‌లెట్ కలకలం...అధికారులు ఉరుకులు పరుగులు



**నందికొట్కూరు,డిసెంబరు 18,ప్రభాతవార్త:** పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో దాదాపు 11 మంది చాక్‌లెట్ తిని అస్వస్థతకు గురి కావడం తీవ్ర కలకలం రేపింధి. గురువారం ఉదయం పాఠశాలకు వచ్చిన ముగ్గురు బాలికలు కడుపు నొప్పి తలతిరుగుతుందని చెప్పడంతో వారిని ఉపాధ్యాయులు పరామర్శించే లోపు మరి కొంత మంది తమ పరిస్థితి బాగాలేదని చెప్పడంతో వారిని అస్పత్రికి పంపి ంచి నట్లు తెలిసింది. ఇంతలో ఈ విషయం దావాణంలా వ్యాపించడంతో పట్టణ సి.ఐ.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, రూరల్ సి.ఐ.సుబ్రమణ్యం, మండల విద్యాధికారి రామిరెడ్డి, తహసీల్దార్ బి.శ్రీనువాసులు, సి.డి.పి.వో. మంగవళ్ళి హుటాహుటిన పాఠశాల వద్దకు చేరుకొని సంఘటనపై ఆరా తీసి విద్యార్థినీల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. గత మూడు రోజులు క్రితం విద్యార్థిని చాక్‌లెట్లు ఇచ్చిందని వాటిని తిన్నందు వలెనే ఇది జరిగిందని కొందరు బయటకొని తిన్నామని మరి కొందరు పొంతన లేని సమాధానం చెప్పారు. దీంతో అధికారులు పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు ను చర్చించారు. ప్రసు_తం విద్యార్థులకు ఎలాంటి ప్రమాదంలేదని అందరు క్షేమంగా ఉన్నారని తెలియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఇంతకు ఏమి జరిగిందనేది చర్చనీయాంశంగా మారింది. పాఠశాలలో మధ్యా హ్న భోజనాన్ని తహసీల్దార్ పరిశీలించి రుచి చూసి సంతృ ప్తిని వ్యక్తం చేశారు. పాఠశా లలో పరిశుభ్రత పాటించాలని, మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అంధించాలని సూచించారు.



# మహానంది.. దివ్యచరిత్ర..!

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, నంద్యాల జిల్లా, మహానంది మండలం లోని రెవెన్యూయేతర గ్రామం. ఇది మహానంది మండలానికి కేంద్రం.నల్లమల కొండలకు ఇది తూర్పున ఉంది. దాని చుట్టూ అడవులు ఉన్నాయి. మహానందికి 15 కిలోమీటర్ల పరిధిలో నవ నందులుగా పిలువబడే తొమ్మిది నంది పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. నవ నందులలో మహానంది ఒకటి. ఇక్కడ ఒక ముఖ్య పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన మహానందీశ్వర స్వామి ఆలయం ఉంది.ది మహా శివుడు మహానంది రూపంలో వెలసిన పుణ్యక్షేత్రం. శివుని గొప్ప ఉత్సవంగా పేరొందిన మహా శివరాత్రిని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి, లేదా మార్చిలో ఘనంగా ఇక్కడ ఉత్సవం జరుగుతుంది.ఈ పురాతన ఆలయం సా.శ. 7 శతాబ్దం నాటిది. 10వ శతాబ్దపు పలకల శాసనాలు ప్రకారం ఈ దేవాలయం అనేక సార్లు మరమ్మత్తులు జరిగినట్లుగా, పునర్నిర్మించబడినట్లు తెలుపుతున్నాయి.



**చేరుకునే మార్గాలు :**

నంద్యాల నుండి మహానంది సుమారు 21 కి.మీ. సమీప అంతర్జాతీయ విమానాశ్రయం హైదరాబాద్‌లో ఉంది, ఇది దాదాపు 215 కిలోమీటర్ల దూరంలో ఉంది. సమీప రైల్వే స్టేషన్ నంద్యాలలో ఉంది.ద్యాల పట్టణం నుండి మహానంది చేరుకోవడానికి 2 మార్గాలు ఉన్నాయి. తిమ్మాపురం మీదుగా ఒక మార్గం బస్టాండ్ నుండి 17 కి.మీ దూరంలో ఉన్న అతి చిన్న మార్గం.మరొక మార్గం, గిద్దలూరు రోడ్డు మీదుగా బోయలకుంట్ల క్రాస్ వద్ద ఎడమవైపు నుండి వెళ్లే మార్గం. ఇది నంద్యాల నుండి 24 కి.మీ దూరంలో ఉంటుంది.

**దివ్యచరిత్ర..!**

పూర్వం కర్నూలు మండలం లోని కొంత ప్రాంతాన్నినందనరాజు అనే పుణ్యపురుషుడు పరిపాలించేవాడు. అతను నిత్యవచనుడు, పరమ దయా భాసురుడు, పరమేశ్వర భక్తుడు. నిత్యము శివలింగార్చన చేయనిదే పచ్చి మంచినీరు కూడా ముట్టని పరమనిష్టాపరుడు. అతను ప్రతినిత్యం గోక్షీరంతో శివాభిషేకం చేసేవాడు. అందుకే ప్రత్యేకంగా ఆవులమందను పోషించేవాడు. అన్ని ఆవులలోను ఓ కపిలక్షీరము ప్రత్యేకంగా అభిషేకానికై వినియోగించేవాడు. ఆ గోసంరక్షణకు గోపాలుడనే అతి నమ్మకమైన బంటును నియమించాడు.





- మహానంది ప్రభాతవార్త

## నియోజకవర్గంలో బిజేపి నాయకులలలో అసంతృప్తి

**- భైరెడ్డి శబరి అనుచరులు అంటూ దూరం చేస్తున్న జిల్లా నాయకత్వం**

**- పార్టీలు మారిన వారికే గుర్తింపు**



**నందికొట్కూరు, డిసెంబరు 18, ప్రభాతవార్త:** నందికొట్కూరు నియోజకవర్గంలో ఏళ్ళ తరబడి భారతీయ జనతా పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారిని పార్టీకి దూరం చేసే కుట్రలు జరుగుతున్నాయని బిజెపి సీనియర్ నాయకుల గూడూరు రవికుమార్‌రెడ్డి తో పాటు పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం వారు ప్రభాతవార్తతో మాట్లాడుతు ఇంత వరకు ఎలాంటి పదవులు లేక పోయిన బిజెపి బలోపితం చేసేందుకు అహోర్నిశలు కష్టపడి ఎదురుదెబ్బలు తిని జిల్లాస్థాయిలో పోరాటాలు చేశామని, నేడు ఒక పథకం ప్రకారం బిజెపి సీనియర్ నాయకులను,కార్యకర్తలను బిజేపికి దూరం చేసేందుకు ప్రస్తుతం ఉన్న జిల్లా నాయకత్వం కుట్రలు చేస్తున్నదని వారు తెలిపారు. పార్టీ పరంగా ఏ కార్యక్రమం జరిగిన సీనియర్ నాయకులకు సమాచారం ఇవ్వడంలేదని, పార్టీ నుండి పొమ్మన లేకుండా పొగబెట్టేలా నాయకులు వ్యవహారిస్తున్నారని వారు తెలిపారు. ఇటీవలే పార్టీలు మారి పదవులు పొందిన వారు అహోర్నిశలు కష్టపడిన వారిని బిజేపికి దూరం చేస్తు కొత్తగా వచ్చిన వారికి వత్తాసు పలుకుతు పాత వారిని పక్కన పెడుతన్నారని, ఇది బిజెపి సిద్ధాంతాలకు కట్టుబడి పని చేసిన నాయకులను, కార్యకర్తలను విస్మరించడం దారుణమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో డాక్టర్. భైరెడ్డి శబరి బిజెవైఎం కన్వీనర్‌గా పని చేశారని ఆమె నాయకత్వంలో బిజెపి కోసం పని చేశామని. దానిని సాకుగా చూపుతు పాతవారిని బిజెపికి దూరం చేస్తున్నారని వారు తెలిపారు. నందికొట్కూరు మండలం నుండి పార్టీ ఆదేశాల మేరకు 25మందిని ఆన్‌లైన్ సభ్యత్వం చేయించిన సంధర్భాలు ఉన్నాయని, నియోజకవర్గంలో బిజెపికి ఓటు బ్యాంక్ ఉందని, నేడు కొత్తగా వచ్చి ఆ ఓటు బ్యాంక్‌ను దూరం చేస్తున్నారని, ఇన్నేళుగా కష్టపడ్డామని కూటమి ప్రభత్వం వచ్చిన సీనియర్ నాయకులకు గుర్తింపు లేదని, ఇప్పటికైన పార్టీ అధిష్టానం తగు చర్యలు తీసుకొని నంద్యాల పార్లమెంట్‌లో బిజెపిని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని అలాగే పాత నాయకులను, కార్యకర్తలు పార్టీకి దూరం కాకుండా చూడాలని వారు కోరారు..

## సాధన విద్యానికేతన్ విద్యార్థుల ప్రతిభ

**తుగ్గలి, డిసెంబరు 18, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన తుగ్గలిలోని సాధన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఐశ్వర్య, గోపాల్ మహారాష్ట్రంలోని రాయగడ్ జిల్లాలో నిర్వహించిన జాతీయ స్థాయి రోప్ స్టిప్పింగ్ పోటీలలో అత్యంత ప్రతిభ కనపరిచారని కరస్పాండెంట్ దండు బాస్కర్‌యాదవ్ తెలిపారు. రోప్ స్కిప్పింగ్ క్రీడా పోటీలలో రపతి మొక్కను పరిచిన విద్యార్థులకు ఎంఈఓ-1 మాలతి, ఎంఈఓ-2రమా వెంకటేశ్వర్లు ప్రత్యేంగా అభినంధించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి కనపబరచాలన్నారు. యువత సెల్ పోన్లకు, చెడు వ్యవసనాలకు బానిసలై తమ బంగారు భవిషత్తును నాశనం చేసుకుంటున్నారని, అలా కాకుండా విద్యార్థులు చదవుకు ఇచ్చిన ప్రాధాన్యతనుక్రీడలకుఉ ఇవ్వాలని, క్రీడారంగంలో రాణిస్తే ఉద్యోగవకాశాలలో ప్రాధాన్యత ఉంటుందని వారు తెలిపారు.

## జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్ ఆదేశాల మేరకు విస్తృత తనిఖీలు



**ఆలూరు, డిసెంబరు 18, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, సి.ఐ.శివశంకర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎస్సై మన్మధ విజయ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పోలీసులు విస్తృతంగా వాహనాలను తనిఖీలు చేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతు చిన్న పిల్లల చేతుల్లో వాహనాలు ఇవ్వడం వలన ప్రమాదాలకు గురి అవుతున్నారని, అలాగే ట్రాఫిక్ నిభంధనలు పాటించడంలేదని, కావున ట్రాఫిక్ నిభంధనలు కట్టుదిట్టం చేయాలన్న లక్ష్యంతో ఈ తనిఖీలు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, మైనర్‌గా ద్విచక్రవామానాలు నడుపుతున్న పలువురిని గురర్తించి వారిపై జరిమానాలు విధించారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై కూడా ప్రమాదం జరిగినప్పుడు కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు. భవిషత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తల్లిదండ్రులు తమ పిల్లలపై పర్యవేక్షణ పెంచాలని ఆయన తెలిపారు.

## 22 న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాబ్ మేళా

**ఆలూరు, డిసెంబరు 18, ప్రభాతవార్త :**




ఈ నెల 22వ తేదీన స్తానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎల్.ఆనంద్ రాజ్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ వి.రమాదేవి తెలిపారు. గురువారం బ్రోచర్లను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతు ఆసక్తి గల నిరుద్యోగులు యువతీ యువకులు 22వ తేదీన ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు ప్రారంభమవుతాయన్నారు. జాబ్ మేళాకు హజరయ్యే వారు పదవతరగతి, ఇంటర్, ఏదైనా డిగ్రీ చదివి 18 నుండి 35 ఏళ్ళ లోపు వారు అర్హులని, ఇందులో ఎంపిక అయిన అభ్యర్థులకు నెలకు రూ.10 వేల నుండి రూ.20 వేల వరకు జీతం ఉంటుందని తెలిపారు. కావున ఆసక్తి గల వారు కచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్‌చ ఆధార్ కార్డు, రెండు పోటోలతో హాజరు కావాలని మరిన్ని వివరాలకు 9010003132 సంప్రదించాలని వారు తెలిపారు.

## విజ్ఞాన ప్రదర్శనలతో విద్యార్థుల మేధోశక్తిని పెంపొందించవచ్చు

**- ఎంఈఓ-2 కబీర్‌సాబ్**

**హొళగుంద, డిసెంబరు 18, ప్రభాతవార్త;**



విజ్ఞాన ప్రదర్శనలతో విద్యార్థుల మేధోశక్తిని పెంపొందించవచ్చని మండల విద్యాశాఖ అధికారి-2 కబీర్‌సాబ్ అన్నారు. మండలకేంద్రమైన హొళగుందలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలో ఆయన ముఖ్య అతిదిథగా పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో మండడలంలోని వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు ఉపాధ్యాయులు 42 రకాల సైన్స్ మరియు గణిత నమూనాలను ప్రదర్శించారు. మండల స్థాయిలో మొదటి స్థానం సాధించిన వారిలో హొళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సంబందించిన విద్యశ్రీ, కె.భువనేశ్వరి, హెబ్బటం గ్రామంలోని జెడ్పీ పాఠశాల నుంచి అనంతలక్ష్మి, గజ్జహళ్లి గ్రామ జిల్లా పరిషత్ పాఠశాల నుంచి మల్లి, సుళువాయి గ్రామ జిల్లా పరిషత్ పాఠశాల నుంచి హుసేన్‌సాబ్, నయన, ఇంగలదహాల్ గ్రామం నుంచి దీపిక విజేతలుగా నిలిచారన్నారు. వారంతా ఈనెల 20వ తేదీన కర్నూలు పట్టణంలోని మోడల్ పాఠశాలలో నిర్వహించే ప్రదర్శనలో తమ ప్రదర్శనను ప్రదర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లార్తి, హెబ్బటం, హొళగుంద, క్లస్టర హెచ్‌ఎంలు, ఎంఈఓ-1 సుధారాణి, ఆయా గ్రామాల పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అరబిక్ భాషా దినోత్సవం కార్యక్రమంలో.. టీజీ వెంకటేష్

**(మొదటి పేజీ తరువాయి ) :** ప్రత్యేకతగా ఆయన వివరించారు .మన దేశంలో మెజారిటీ కమ్యూనిటీల కంటే ముస్లిం మైనార్టీలకు సంబంధించి రాజ్యాంగపరంగా మెరుగైన హక్కులు కల్పించబడ్డాయని వివరించారు. తాను రాజ్యసభ సభ్యుడిగా ఉన్న సమయంలో దేశానికి సంబంధించి కీలకమైన బిల్లుల ఆమోదం పొందడం కోసం బిజెపి పెద్దల ఆహ్వానం మేరకు తాను ఆ పార్టీలో చేరడం జరిగిందని , కేవలం కీలకమైన బిల్లుల ఆమోదం కోసమే ఆ నిర్ణయం తీసుకున్నామని వివరించారు. తాను పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్గా ఉన్న సమయంలో కాశ్మీర్ ప్రాంతంలో పర్యటించానని ,అక్కడి ప్రజలు ఎంతో ఆప్యాయంగా చూశారని, వారికి సంబంధించిన వినతి పత్రాలను తాను స్వీకరించినట్లు గుర్తు చేశారు .ఎవరు ఏ మతానికి చెందిన వారైనా అన్ని మతాల సారాంశం మంచి చేయాలన్నదే అన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని చెప్పారు .మనదేశంలో వేల సంవత్సరాల క్రితం సంస్క ృత భాష ఆవిర్భవించిందని ,ఆ భాషను మన ప్రాంతంలో ఆదరించకున్నా ,జర్మన్ లాంటి దేశాలలో ఆదరించడం అభినందనీయమని చెప్పారు. అక్కడ సంస్క ృతం భాషకు సంబంధించి ఎన్నో పరిశోధనలు జరుగుతున్నాయని వివరించారు. అలాగే వందల సంవత్సరాల క్రితం క్రితం పుట్టిన అరబిక్ భాష అరబ్ దేశాలలో ప్రాచుర్యం కలిగిందని, ఆ భాషలో కూడా ఎన్నో పరిశోధనలు జరుగుతున్నాయని వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో అరబిక్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ కు తరలిపోయిందని, ప్రస్తుతం ఉన్న ఆంధ్రప్రదేశ్లో అరబిక్ డిపార్ట్మెంట్ ఏర్పాటుకు కృషి చేస్తామని, అన్ని కుదిరితే దానిని కర్నూల్ లో ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తామని ఆయన వెల్లడించారు. ఉస్మానియా కళాశాలలో చదివిన తన కుమారుడు రాష్ట్ర మంత్రిగా ప్రజలకు సేవ అందిస్తున్నాడని ,ఇదే కళాశాలలో చదివిన తన కూతురు బెంగళూరులో పారిశ్రామికవేత్తగా ఎదిగారని ఆయన గతాన్ని గుర్తు చేసుకున్నారు. కర్నూల్ నగరంలో హజ్ హౌస్ నిర్మాణానికి ఎంతో ప్రయత్నం చేశామని అయితే రాష్ట్ర విభజన నేపథ్యంలో అది సాధ్యం కాలేదని వెల్లడించారు. అనంతరం ఇతర వక్తలు మాట్లాడుతూ కర్నూల్ నగరంలో కుల ,మతాల కతీతంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ చేస్తున్న కృషిని ప్రశంసించారు .గత 30 సంవత్సరాలుగా ఆయన రాజకీయాల్లో ఉన్నప్పుడు నుండి కర్నూలు నగరంలో అన్ని సామాజిక వర్గాలతో పాటు ముస్లిం మైనార్టీల సంక్షేమానికి వారి అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు.

## పదిలో మంచి ఫలితాలు సాధించండి

**- డేవిడ్ ఆంథోనీ - పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత**

**మంత్రాలయం, డిసెంబరు 18, ప్రభాతవార్త;**

పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని సుంకేశ్వరి గ్రామానికి చెందిన డేవిడ్ ఆంథోనీ అన్నారు. గురువారం మండలంలోని సుంకేశ్వరి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు డేవిడ్ ఆంథోనీ ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలే తమ గ్రామంలోని పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ అయ్యిందన్నారు. మొదటి బ్యాచ్ పదో తరగతి విద్యార్థులకు ఈ స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలని, పదో తరగతిలో అధిక మార్కులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ అయ్యప్ప, గ్రామపెద్దలు రామలింగప్ప, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, పీఎస్ హెచ్‌ఎం రామకృష్ణయ్య, ఉపాధ్యాయులు గోపాల్‌రెడ్డి, జానకిరామ్, ఆశ, సుజాత, శివశంకర్, షబ్బీర్‌బాషు, బాలమద్దయ్య, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఆలూరు అభివృద్ధికి ఆదోని జిల్లా కావాలి

**ఆలూరు, డిసెంబరు 18, ప్రభాతవార్త:**




అత్యంత వెనుకబడిన ఆలూరు ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఆదోని జిల్లా కావాలని బిజేపి నాయకులు చిదానంద, వెంకట రాముడు, తిమ్మప్ప, రవీంద్ర డిమాండ్ చేశారు. గురువారం ఆలూరు బస్టాండులో జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు ఏడవ రోజు కొనసాగింది. దీక్షలో బిజేపి నాయకులు ప్రకాష్‌రావు, నరసింహులు, రాజ్‌గోపాల్, సోమల నాయుడు కూర్చోన్నారు. దీక్షలో ఉన్న వారికి జేసి నాయకులు కత్తి రామాంజనేయులు, చాపల గోపాల్, భూపేష్, ఎల్లపప, చంద్రకాంత్‌రెడ్డి, సంఘీబావం తెలిపారు. ఈ విషయంపై బిజేపి అధిష్టానం దృష్టికి తీసుకుపోతామని, జేఏసీ చేస్తున్న ఈ కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు వారు తెలిపారు.

## ప్రతి తల్లి తమ బిడ్డలకు పోలియో చుక్కలు వేయించాలి - కమీషనర్



**నందికొట్కూరు, డిసెంబరు 18, ప్రభాతవార్త :** ఈ నెల 21వ జరగబోయే పోలియో చుక్కల కార్యక్రమంలో ప్రతి తల్లి తమ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబి అన్నారు. గురువారం స్తానిక మున్సిపల్ జైకిసాన్ పార్కులో పల్స్‌పోలియో శిక్షణా కార్యక్రమానికి కమీషనర్ హాజరయ్యారు. ఈసంధర్భంగా ఆమె మాట్లాడుతు తమ పిల్లల భవిషత్ దృష్టిలో పెట్టుకొని ప్రతి తల్లి తమ చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని ఆమె తెలిపారు. అనంతరం పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్.దివ్యమణి మాట్లాడుతు పోలియో మహామ్మారి వ్యాది నుండి తమ పిల్లలను కాపాడుటకై ఈ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, పుట్టన బిడ్డ నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేస్తారని తమ పిల్లల భవిషత్‌కై తల్లులు ఆదివారం జరిగే పోలియో కార్యక్రమంలో పోలియో చుక్కలు వేయించాలని ఆమె సూచించారు. తమ పిల్లల పోషక ఆహారం లోపం మరియు ఆనారోగ్యం పట్ల జాగ్రత్త పడాలని ఐసిడిఎస్ సి.డి.పి.ఓ. మంగవల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంల, ఆశాలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు మరియు పట్టణ ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## బాల కార్మీకుల నిర్మూలన కోసం స్పెషల్ డ్రైవ్


**వెలుగోడు, డిసెంబరు 18, ప్రభాతవార్త :**



మండలంలో బాల కార్మీకుల నిర్మూలన కోసం గురువారం వెలుగోడు పట్టణంలో ఆత్మకూరు సహాయ కార్మీక అధికారి సారా మార్గరెట్, నంద్యాల సర్కిల్-1 సహాయ అధికారి విద్యావతి ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వ హించారు. పట్టణంలోని అన్నిరకాల వ్యాపార, కార్మీక సముదాయాలలో తనిఖీలు చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు బాల కార్మీకులను వ్యాపార సంస్థల్లో కార్మీక సముదాయాల్లో పనిలో పెట్టుకోరాదని, ఎవరైన కర్మీక చట్టాలను వ్యతిరేకించినట్లు అయితే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. అదే విధంగా ప్రతి కార్మీకుడు కార్మీక శాఖ కార్మీకులుగా నమోదు చేసుకొని ప్రభుత్వ పరంగా వచ్చే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారిణి సునందకుమారి, సిబ్బంది, నంద్యాల బర్ట సోసైటి సంపత్, బాస్కర్‌రాజెఉ, అంగన్వాడీలు, పోలీసులు పాల్గొన్నారు.

# బెలూం గుహల.. అందాలు..!

**- కొలిమిగుండ్ల ప్రభాతవార్త**




బెలూం గుహలు ఆంధ్రప్రదేశ్ రాయలసీమలోని నంద్యాల జిల్లాలోని కొలిమిగుండ్ల మండలంలో మండల కేంద్రానికి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. భారత ఉపఖండంలో మేఘాలయ గుహల తరువాత ఇవే రెండవ అతిపెద్ద గుహలుగా భావిస్తున్నారు.

పాతాళగంగ ఇది నిత్యం ప్రవహిస్తూ భూగర్భంలోకి వెళ్ళిపోయే చిన్న ఏరు. ఇది ఆగ్నేయం నుంచి వాయవ్య దిశకు ప్రవహిస్తుంది. గుహలకు 2 కి.మీ దూరంలో ఉన్న బెలూం ఊరిలోని ఒక బావి వద్దకు ఈ పాతాళగంగ ప్రవహిస్తుంది అని నమ్మిక.

సప్తస్వరాల గుహ ఇక్కడి శిలాస్ఫటికాలని కర్రతో కాన్నీ వేళ్ళతో కానీ మీటినప్పుడు సంగీతం లాగా వినిపిస్తుంది. దీన్ని 2006లో పర్యటకులకు అందుబాటులోకి తెచ్చారు. ధ్యానమందిరము





ఇది ప్రవేశద్వారం దగ్గర్లో ఉంటుంది. ఇక్కడి ఒక ఆసక్తిదాయక అంశం తలగడతో పాటు ఉన్న మంచం ఆకారం. ఇక్కడ ప్రాచీన కాలంలో ఋషులు ఉండేవారని స్థానిక

**కథనం.** ఈ ధ్యానమందిరాన్ని బౌద్ధ భిక్షువులు ఉపయోగించేవారు. అప్పటి అవశేషాలు ఎన్నో ఇక్కడ లభ్యం కాగా అవి ఇప్పుడు అనంతపురం లోని మ్యూజియంలో ఉన్నాయి. వేయి పడగలు ఇక్కడి శిలాస్ఫటికాల కూర్పు నాగు పాము పడగను తలపిస్తుంది. పైకప్పు నుంచి వేలాడే శిలాస్ఫటికాలు వేల నాగుపాములు పడగలు విప్పాయా అన్నటు ఉంటాయి.

మర్రిచెట్టు గది ఈ ప్రదేశం ఒక పెద్ద స్తంభంతో, పైనుంచి వేలాడే శిలాఫటికాలతో ఉండి, ఊడల మర్రిని తలపిస్తుంది.



# మండల స్థాయి విద్య వైజ్ఞానిక సదస్సు ప్రారంభం

**కర్నూలు అర్బన్, డిసెంబర్ 18, ప్రభాతవార్త :**



శరీరనగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి విద్య వైజ్ఞానిక సదస్సును ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల అభివృద్ధి అధికారి జి. నాగ శేషాచల రెడ్డి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో నగేష్, మండల విద్యాశాఖ అధికారిఎం. శ్రీనివాసులు, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సంజామల చిన్న ఖాసిం సాహెబ్ సార్ పాల్గొని విద్యా రంగంలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాల్సిన అవసరాన్ని గురించి వివరించారు. మండలంలోని వివిధ పాఠశాలల నుండి వచ్చిన ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని తమ విజ్ఞానాన్ని ప్రదర్శించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకతను పెంపొందించడమే లక్ష్యంగా ఈ సదస్సు నిర్వహించబడిందని నిర్వాహకులు తెలిపారు.

# ఏఐవైఎఫ్ యువజన మాస పత్రిక ఆవిష్కరణ

**కర్నూలు, డిసెంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి :**



అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ముద్రించిన యువజన మాసపత్రికను త్రీటౌన్ సీఐ శేషయ్య గారు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐవైఎఫ్ నిరుద్యోగ సమస్యలపై ఉద్యమాలు నిర్వహించడమే కాకుండా సమాజంలో మాదకద్ర వేలపైన యువతను చైతన్యం చేయడంతో పాటు పోటి పరీక్షలకు సిద్ధమవుతున్న యువకులకు ఉపయోగపడే విధంగా కెరియర్ గైడ్ల ఉపయోగపడే విధంగా కరెంట్ అఫైర్స్ తో పాటు వైద్యరంగం పైన, చరిత్ర లాంటి సమాచారాన్ని అందిస్తూ మాస పత్రికను ప్రచురించడం అభినందించదగ్గ విషయమని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాములగౌడ్, శ్రీనివాసులు, నగర కార్యదర్శి బీసన్న, నగర నాయకులు భరత్ అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు

# యువత క్రీడల్లో రాణించాలి

**- టీడీపీ నాయకుల పిలుపు - టీడీపీ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు**

**మంత్రాలయం, డిసెంబరు 18, ప్రభాతవార్త;**



నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో మంచాలమ్మ, మారికాంబ దేవర మహోత్సవం సందర్భంగా టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నీలో చెన్నైకు చెందిన క్రీడాకారులు మొదటి విజేతగా కర్ణాటకలోని గిల్లేసూగూరు గ్రామానికి చెందిన క్రీడాకారులు రెండో విజేతగా నిలిచారు. విజేతలకు టీడీపీ టౌన్ ఇన్‌చార్జి వరదరాజులు రూ.20 వేలు, ఎంపీటీసీ వెంకటేష్‌లు రూ.10 వేలు చొప్పున ప్రోత్సాహక బహుమతులను అందించారు. యువత క్రీడల్లో రాణించాలని టీడీపీ నాయకులు పిలుపునిచ్చారు. క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల సెక్రటరీ కమ్మరి నరసింహులు, రగు, టైగర్ రఘు, గుడిసె రాజన్న, మద్రి శివ, జగదీష్, టీబీ నరసింహా తదితరులు పాల్గొన్నారు.

# విధ్యార్థులకు ఆధునిక పద్దతుల్లో విద్యబోధన అందించాలి

**క్రిష్ణగిరి, డిసెంబర్ 18, ప్రభాతవార్త :**



విధ్యార్థులకు ఆదునిక పద్దతుల్లో విద్యభోదన అందించాలని మారుచున్న కాలంతో పాటు విద్యను అందించాలని యం.పి.డి.ఓ మోహన్‌కుమార్ అన్నారు. గురువారం రోజు మండల పరిదిలోని అమకతాడు గ్రామంలో ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. టీచర్ల హాజరును రిజిష్టరును పరిశీలించారు. విద్యార్థులకు మంచి ఆహారంను పెట్టాలని సూచించారు. పాఠశాల పరిశసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మండల యం.ఇ.ఓ విజిట్ చేయకపోవడం సంవత్సరానికి రెండుసార్లు విజిట్‌చేస్తే ఎలా అన్నారు. ఈ అదికారుల పద్దతి మార్చుకోవాలన్నారు. విద్యార్థులకు విలువలతో పాటు విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం అంగన్‌వాడి సెంటర్లను, ఉన్నత పాఠశాలను, త్రాగునీటి వ్యవస్థను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జైలు ఖైదీలకు అడ్వికెట్, ప్యారాలీగల్ వాలంటరు ఉంటారు


**నంద్యాల, డిశంబరు 18, ప్రభాతవార్త ప్రతినిధి :**



జైలు ఖైదీలకు న్యాయ సహాయాలు ఇవ్వడానికి అడ్వికెట్, ఒక న్యాయ ప్యారా వాలంటరు ఉంటారని వారి ద్వారా న్యాయ సహాయం పొందవచ్చుని జిల్లా ప్రదాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాది కార సంస్థ అద్యక్షులు జి.కుబర్జి మరియు బి.లీలావెంకటశేషాద్రి, కార్యదర్శిజిల్లా న్యాయ సేవా ది కార సంస్థ నంద్యాల స్పెషల్ జైలును అకస్మికంగా తనికీ చేశారు. ఈసందర్బముగా జిల్లా జర్జి జైలు నందు ఏర్పాటు చేసిన ప్రిజన్ లీగల్‌ఎయిడ్ హెల్ప్‌డెస్క్ మరియు క్లినిక్ ను తనికీ చేసి జైలుఖైదీలకు ప్రిజన్ లీగల్ ఎయిడ్ హెల్ప్‌డెస్క్ క్లినిక్ గురించి వివరించారు. ఇందులో ఒక అడ్వికెట్ ఒక ప్యారా లీగల్ వాలంటర్ ఉంటారని వారు ఖైదీలకున్యాయ సహాయాలు అందిస్తారని చెప్పారు. జైలులో ఉన్న ఖైదీలువారికి ఉన్న హక్కులను తెలుసుకోవాలని తెలిపారు. ఖైదీలకు ఎరికైనా న్యాయవాదులు లేకుంటే ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. 70ఏళ్ల వయస్సు పైబడిన ఖైదీలకు అనారోగ్యంతో బాద పడే వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తామని త్వరలో బెయిల్ మంజూరు అయ్యేలా కృసి చేస్తామని తెలిపారు. ఖైదీలకు అందించే అహారాన్ని రేషన్‌ను వారి అరోగ్యం గురించి తీసుకుంటున్న చర్యలను పరిశీలాఇంచారు. ఖైదీలను కోర్టు వాయిదా లకు ఖచ్చితంగా హా.రు చెయ్యాలని అదేశించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ పసేవ అదికార సంస్థ కర్నూలును సంప్రదించ వచ్చుఅన్నారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబరు 15100పై ప్రచారము నిర్వహించడము జరిగిందన్నారు. ఈకార్యక్రమంలోనంద్యాల ప్రిన్సుపల్ జూనియర్ సివిల్ జర్జి శ్రీనివాసులు జైలు అదికారులులీగలన ఎయిడ్ న్యాయవాది ఖైదీలు పాల్గొన్నారు.

# సైన్సుఫెయిర్‌తో శాస్త్రీయ పరిజ్ఞానం పెంపోందుతుంది

**క్రిష్ణగిరి, డిసెంబర్ 18, ప్రభాతవార్త :**



సైన్సు ఫెయిర్ కార్యక్రమంతో విద్యార్థులకు శాస్త్రీయ పరిజ్ఞానం పెంపోందుతుందని మండల విద్యాధికారి మైకేల్ అన్నారు. గురువారం రోజు మండల కేంద్రంలోని కస్తూరిభా పాఠశాలలో సైన్సు ఫెయిర్ కార్య క్రమంను చేపట్టినారు. దీనివలన విద్యార్థులకు శాస్త్రీయ విజ్ఞానం మరియు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకొనుటకు చాల ఉపయోగపడుతుందన్నారు. నేడు ఆదునిక యుగం మొత్తం సైన్సు వలననే నడుస్తుందన్నారు. మానవ మనుగడకు సైన్సు ముఖ్యపాత్ర వహిస్తుందన్నారు. విద్యార్థులకు చిన్నప్పటి నుంచే దీనిపైన అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. సైన్సు ఫెయిర్ పోటీల్లో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తామన్నారు. కస్తూరిభా పాఠశాల ప్రిన్సిపాల్ చైతన్య స్రవంతి, మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ నిర్మలకుమారి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీ పైరయ్య ఆంజినేయ్య స్వామికి 50, వేలు విరాళం



**పెద్దకడబూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త :** మండల పరిధిలో బసలదొడ్డి గ్రామంలో వెలిసిన శ్రీ పైరయ్య ఆంజనేయస్వామి దేవాలయ రాతిశిల ముఖద్వారానికి అదే గ్రామానికి చెందిన ఆలూరు ఈరన్న కుమార్తె రాధిక కొడుకు ఆంజనేయులు పేరు మీద 50, వేలు విరాళాన్ని ఆలయ పూజారి రామకృష్ణ స్వామి కి అందించినట్లు గురువారం విలేకరులకు తెలిపారు దేవాలయ అభివృద్ధి కొరకు విరాళం ఇచ్చిన ఆలూరు ఈరన్న ను ఆలయ పూజారి , గ్రామ పెద్దలు తదితరులు అభినందించారు

# హైందవ కుటుంబ వ్యవస్థలో నైతిక విలువలు రావాలి

**- లలిత పీఠం మేడ సుబ్రహ్మణ్యంస్వామి**

**దేవనకొండ, డిసెంబరు 18, ప్రభాతవార్త;**



హైందవ కుటుంబ వ్యవస్థలో నైతిక విలువలు తీసుకుని రావాలని లలిత పీఠం మేడ సుబ్రహ్మణ్యంస్వామి అన్నారు. గురువారం తిక్కస్వామి దర్గా వద్ద గల కళ్యాణ మండపంలో హిందూ ధర్మ సమ్మేళన సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ఆర్‌ఎస్‌ఎస్ కర్నూలు జిల్లా ప్రచారక్ వెంకటశేషు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ పౌరుడు దేశభక్తిని కలిగి ఉండాలని, అప్పుడే భారతదేశం ప్రపంచ దేశాల ముందు నిలబడగలుగుతుందన్నారు. నేడు కుటుంబ వ్యవస్థలో నైతిక విలువలు దిగజారిపోవడానికి ప్రధాన కారణం కుటుంబంలోని వ్యక్తులేనని, దీనిని సరిదిద్దుకోవడానికి కుటుంబంలోని తల్లిదండ్రులు పిల్లలకు నైతిక విలువల గురించి, క్రమశిక్షణ గురించి నేర్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో వెల్దుర్తి హనుమాన్ జంక్షన్ వ్యవస్థాపకులు రామాంజనేయస్వామి పాల్గొని మాట్లాడారు. హైందవ సంస్కృతిని హైందవ సంప్రదాయాన్ని ఆచారాలను ప్రపంచ దేశాల ముందు వివేకానందుడు ఘనంగా తెలియజేయడం జరిగిందన్నారు. అమెరికాలోని చికాగోలో జరిగిన హైందవ సమ్మేళనంలో వివేకానందుడు హైందవ సంప్రదాయాలు, ఆచారాలను చక్కగా వివరించడం జరిగిందన్నారు. ప్రజల్లో నేడు ఆర్భాటముతో కూడిన భక్తి భావాలు కలిగి ఉన్నాయని, నైతికతముతో కూడిన భక్తిభావాలు అణగారిపోతున్నాయన్నారు. ప్రజల్లో నైతిక భావాలతో కూడిన భక్తి ప్రవర్తులు పెరగాలన్నారు. సమాజంలోని పౌరులకు దేశభక్తి ఎప్పుడైతే హైందవ సంస్కృతిలో భారతదేశం పెరుగుతుందో అప్పుడే దేశం దృఢంగా నిలబడుతుందన్నారు. ఈ సమావేశంలో భీమలింగేశ్వరస్వామి దేవస్థానం అధ్యక్షులు గూడూరు లక్ష్మిరెడ్డిస్వామి, నెల్లిబండ మల్లికార్జునరెడ్డి, అలారుదిన్నె మల్లికార్జునగౌడ్, పులికొండ రామాంజనేయులు, కొత్తపేట భీమేషు, పాలకుర్తి వీరేష్, దేవనకొండ వీరయ్య, కప్పట్రాళ్ల కౌలుట్ల, నేలతలమరి రంగాచారి, తలమారి రాముడు, దేవనకొండ నాగేంద్ర, వీరాచారి, రఘునాథ్, సురేంద్ర, కౌలుట్ల, లింగారెడ్డి, రామాంజనేయులు, వెలమకూరు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణా కార్యక్రమాన్ని పర్యవేక్షించిన పిడి శ్రీధర్‌రెడ్డి

**పగిడ్యాల, డిసెంబరు 18, ప్రభాతవార్త :**



నేషనల్ రూరల్ లైవులీహుడ్ నేషనల్ ప్రాజెక్టులో భాగంగా స్థానిక స్త్రీశక్తిభవనంలో ఎపిఎం కళావతి అధ్వర్యంలో ఎగ్జుక్యూటీవ్ సభ్యులకు, స్టాప్‌కు, విఓఏలకు ఓబిలకు యాక్షన్ ప్లాన్‌పై నిరవహిస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని గురువారం ప్రాజెక్టు డైరెక్టర్ వైబి శ్రీధర్‌రెడ్డి పర్యవేక్షించారు. వారికి తగిన సూచనలు ఇచ్చారు. మూడు రోజుల నుండి యాక్షన్ ప్లాన్‌పై శిక్షణా కార్యక్రమం కొనసాగుతుంది. మూడవ రోజు ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డి పర్యవేక్షించారు. అందరిచేత ప్రతిజ్ఞచేయించారు. డీసిఎం ఐబి నాయక్, ఏపిఎం ఐబి పుణ్యవతి, ఏపిఎం కళావతి, సిసిలు శ్రీనివాసులు, జంగిలయ్య, నాగన్న, స్వర్ణ, మండల మహిళా సమాఖ్యాఅధ్యక్షురాలు నిర్మలాదేవి పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామి దేవాలయానికి వంట పాత్రలు విరాళం

**మంత్రాలయం, డిసెంబరు 18, ప్రభాతవార్త;**



మంత్రాలయం మండలకేంద్రంలోని ఆంజనేయస్వామి దేవాలయానికి ఆడిటర్ శంకర్, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యురాలు జంగం సుజాత దాదాపు రూ. లక్షన్నర విలువ చేసే వంట సామగ్రిని విరాళంగా ఇచ్చారు. గురువారం టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు వై.సీతారామిరెడ్డి చేతులమీదుగా సామగ్రికి ప్రత్యేక పూజలు నిర్వహించి, దేవాలయంలో అర్చకులకు పెద్దాయన చేతులమీదుగా అప్పగించారు. అంతకముందు ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. పెద్దాయనకు దేవాలయం అర్చకులు భీమయ్య, సూరి, భాస్కర్, శాలువా కప్పి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు. అనంతరం ఆడిటర్ శంకర్‌స్వామి, కుటుంబ సభ్యులు పెద్దాయనకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, గోరుకల్లు కృష్ణస్వామి, జనార్ధన్‌రెడ్డి, వీకేసీ రాఘవేంద్ర, చంద్రశేఖర్‌గౌడ్, నరసింహయ్యశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# ఆదునిక పరిజ్ఞానంతో పనిచేయాలి

**క్రిష్ణగిరి, డిసెంబర్18, ప్రభాతవార్త ;**



ఆదునిక పరిజ్ఞానం ఉపయోగించి పనితీరులో వేగం ఖచ్చితత్వం కనపరచాలని ఐ.సి.డి.యస్ సి.డి.పి.ఓ లూక్ అన్నారు. గురువారం రోజు వారి కార్యలయంలో అంగన్‌వాడి కార్యకర్తల సమావేశం నిర్వహించి సామ్‌సన్5జి సెల్‌ఫోన్ ట్యాపులను వారికి అందజేశారు. ప్రభుత్వం ప్రతి పనిని టెక్నాలజీ అనుకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. పిల్లల నమోదు ప్రక్రియ తదితర వాటికి ఈ సెల్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. దీనిని ఉపయోగించే పద్దతులను వారికి వివరించారు. పిల్లల జనన మరణాలు ఇందులో నమోదు చేయాలన్నారు. పిల్లలకు మంచే పౌష్టికాహారం, గుడ్లు తదితర వాటిని తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.డ.యస్ సూపర్‌వైజర్లు సుగుణ కార్యకర్త లు సుజాత, రజినీబాయి, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఎదుర్కొంటున్న సమస్య నేలలో సేంద్రీయ కర్బనం లోపించడం

**- సేంద్రీయ కర్భనం పెంచడానికి రైతులు సేంద్రీయ ఎరువులు వాడాలి**

**- నంద్యాల జిల్లా వనరుల కేంద్రం ఉపసంచాలకులు మద్దిలేటి**

**పగిడ్యాల, డిసెంబరు 18, ప్రభాతవార్త :**



రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు కారణం నేలలో సేంద్రీయ కర్భనం లోపించడమనీ నంద్యాల జిల్లా వనరులకేంద్రం ఉపసంచాలకులు ఎంసి.మద్దిలేటి అన్నారు. నంద్యాల జిల్లా మండలకేంద్రమైన పగిడ్యాల రైతుసేవా కేంద్రం కార్యాలయంలో గురువారం ఏఓ డి.మురళీధర్ అధ్యక్షన రైతులకు శిక్షణా కార్యక్రమం జరిగింది. ముఖ్యఅథితిగా హాజరైన డిడిఏ మద్దిలేటి మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు ముఖ్యకారణం నేలలో సేంద్రీయ కర్భనం లోపించిందనీ, సేంద్రీయకర్భనం పెంచడానికి ముఖ్యంగా రైతులు సేంద్రీయ ఎరువులు వాడాలన్నారు. పశువుల ఎరువులు లేనప్పుడు ప్రత్యామ్నాయంగా పంటమార్పిడి పద్దతి అలంభించాలన్నారు. పంటలసరళిలో పప్పు దినుసులపైర్లు అయినటు వంటి పెసర, మినుము, అలసంత మొదలగు పైర్లు సాగుచేయాలన్నారు. పచ్చిఆకు పైర్లు అయినటువంటి జీలుగ, జనుము పిల్లపెసర మొదలగు పైర్లు వేసినేలలో కలియదున్నాలన్నారు. నేలల్లో సేంద్రీయ కర్భనం పెతుతుందనీ, నేలలో చేసే సూక్ష్మజీవులసంతతి పెరుగుతుందన్నారు. నేలలోఉదయజని సూచిక తటస్థానానికి (6.5 నుండి 7.5) చేరుకుంటుందన్నారు. ఈలాంటి నేలల్లో అన్ని పోషకాలు మొక్కకు అందుబాట్లో వుంటాయనీ, సాగుఖర్చుతగ్గుతుందన్నారు. అనవసరంగా ఎరువులు పెట్టె ఖర్చులు తగ్గి సాగు లాభదాయకంగా వుంటుందన్నారు. ప్రతి రైతు పంటలు వేసేముందు మట్టిపరీక్ష తప్పనిసరిగా చేయించుకుని పోషకాలు ఏస్థాయిలో ఉన్నాయో తెలుసుకొని దాని ప్రకారం పంటలు సాగుచేయడంకానీ ఎరువులు వాడకం కానీ చేయాలన్నారు. అంతేగానీ ఇష్టాను సారంగా రసాయనిక ఎరువులు వాడితే భూసారం తగ్గుతుందనీ, పండించిన ధాన్యంలో పోషకాలు లేక ఆలాంటి ఆహారం తినేమనం అనారోగ్యాల పాలవుతామనీ నంద్యాల జిల్లా వనరుల కేంద్రం ఉపసంచాలకులు మద్దిలేటి అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌సి ఏఓ చంద్రశేఖరెడ్డి , ఏఓ డి.మురళీధర్, ఏఈఓలు యం.రాము, సాయికుమార్, రమేష్‌బాబు, విఏఏ ఎన్.పునీత్, ఎంపిఈఓ ఇందు ప్రియ, సహనాథ్, భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్రకార్యవర్గసభ్యులు పల్లె సత్యనారాయణరెడ్డి, మాజీ సింగిల్ విండోడైరెక్టర్ , మాజీ దివాన్‌సాహెబ్, మాజీ ఎంపిటిసి ఖాజాబాబు, నీటితీరువాసంఘం డైరెక్టర్ బొబ్బిటి నాగేశ్వరెడ్డి, రైతులు భాస్కరెడ్డి, నాగేశ్వరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు, మండలంలోని వివిధగ్రామాల రైతులు పాల్గొన్నారు.

# మిల్టన్ స్కూల్‌లో ఘనంగా సపోజ్ క్రిస్మస్ వేడుకలు

**ఆదోనిలీగల్, డిసెంబరు 18, ప్రభాతవార్త;**






ఆదోని పట్టణంలోని మిల్టన్ స్కూల్‌లో గురువారం ఘనంగా సపోజ్ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. మానవాళి ప్రేమ, కరుణ, శాంతి సందేశాలను అందించిన ఏసు ప్రభువు జన్మదినాన్ని పురస్కరించుకుని మిల్టన్ స్కూల్ ప్రాంగణంలో సపోజ్ క్రిస్మస్ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా విలియం సుజిత్ హాజరై క్రిస్మస్ పండగ యొక్క ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రసంగించారు. ప్రేమ, క్షమ, త్యాగం, సేవా భావం వంటి విలువలు సమాజాన్ని ముందుకు నడిపించే శక్తులని, ముఖ్యంగా విద్యార్థులు వీటిని తమ జీవితాల్లో అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మిల్టన్ స్కూల్ కరస్పాండెంట్ రమేష్‌బాబు మాట్లాడుతూ విద్య అనేది పాఠ్య పుస్తకాలకే పరిమితం గాకుండా మానవీయ విలువలతో కూడిన సమగ్ర విద్యగా ఉండాలన్నారు. పండగలు విద్యార్థుల్లో ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈ వేడుకల్లో స్కూల్ ప్రిన్సిపాల్ బి.నాగరాజు, సీఈఓ బి.వెంకటేష్ అధ్యత వహించారు. వారి మార్గదర్శకత్వంలో కార్యక్రమం సాగింది. విద్యార్థులు ప్రదర్శించిన క్రిస్మస్ గీతాలు, ప్రార్థనలు, సందేశాత్మక నాటికలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పండగ వాతావరణంలో మిల్టన్ స్కూల్ ప్రాంగణం ఆనందోత్సవాలతో కళకళ్లాడింది. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం సుశీల, లావణ్య, సునీత, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

# కొణిదేలలో పశు గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం

**నందికొట్కూరు, డిసెంబరు 18, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కొణిదేల గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ నిధులతో పశుగణాభివృద్ధి సంఘం కర్నూలు వారి ఆద్వర్యంలో పశువులలో వచ్చే గర్భకోశ వా ్యధి చికిత్స శిభిరం నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో డిడి డాక్టర్.రాజశేఖర్, నందికొట్కూరు ఏడి డాక్టర్.వరప్రసాద్, డాక్టర్. పుష్పలత రైతులకు పాల ఉత్పత్తి, ఆరోగ్యం, ఎద లక్షణాల, నట్టల నివారణ మరియు లింగనిర్ధారిత వీర్యం పట్ల అవగాహన కల్పించి పశవులకు చికిత్స చేశారు. ఈ శిబరంలో 53 పశువులకు చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, పశువైద్య శిబిరం సిబ్బంది పాల్గొన్నారు.

# రీ-సర్వే ప్రక్రియను లోపరహితంగా.. పూర్తి చేయాలి : సబ్ కలెక్టర్

**: పిజిఆర్ఎస్‌లో వచ్చిన ప్రతి అర్జీకి గడువులోగా న్యాయసమ్మత పరిష్కారం అందించాలి.**



**ఆదోని,డిసెంబర్ 18 ప్రభాతవార్త :**
ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం మరింత బలపడేలా ప్రతి శాఖ పనితీరులో గుణాత్మకమైన మార్పు తీసుకురావాలని ఆదోని డివిజన్ ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని తహశీల్దార్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆదోని డివిజన్‌లో అమలవుతున్న వివిధ శాఖల పనితీరు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా అందుతున్న అర్జీల పరిష్కారం, అలాగే రీ-సర్వే మరియు మ్యుటేషన్ ప్రక్రియల అమలుపై ఆయన విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల అవసరాలు మరియు సమస్యలను సకాలంలో, సమర్థవంతంగా పరిష్కరించినప్పుడే ప్రభుత్వంపై పాజిటివ్ పర్సెప్షన్ పెరుగుతుందని తెలిపారు. పిజిఆర్ఎస్‌లో నమోదయ్యే ప్రతి అర్జీని కేవలం ఫార్మాలిటీగా పరిష్కరించకుండా, క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి పరిశీలన జరిపి, బాధితులకు స్పష్టమైన మరియు సంతృప్తికరమైన పరిష్కారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పెండింగ్ అర్జీలు ఉండకుండా ప్రతి శాఖ నిరంతర పర్యవేక్షణ చేపట్టి, పరిష్కార స్థితిని సకాలంలో ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. రీ-సర్వే ప్రక్రియపై ప్రత్యేకంగా దృష్టి సారించిన సబ్ కలెక్టర్, రెండవ దశలో పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపికైన గ్రామాల్లో మ్యుటేషన్ ప్రక్రియను పూర్తిచేసి, ఫైనల్ నోటిఫికేషన్ జారీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. మ్యుటేషన్‌లో ఎలాంటి పెండింగ్‌లు లేకుండా ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి తుది ఉత్తర్వులు జారీ చేయాలని స్పష్టం చేశారు. అదేవిధంగా మూడవ దశలో ప్రారంభమైన 16 గ్రామాల్లో రీ-సర్వే ప్రక్రియలో భాగంగా జీ.టి (గ్రౌండ్ ట్రూతింగ్) పూర్తి చేయడం, వెక్టరైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయడం, వీఆర్వో మరియు విలేజ్ సర్వేయర్ లాగిన్‌ల ద్వారా జి.వి అప్పీల్ ప్రక్రియను పూర్తి చేయడం, అనంతరం ఫారం-8 జనరేషన్ చేయాలని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియను ప్రభుత్వం నిర్దేశించిన గడువు ప్రకారం ఫిబ్రవరి చివరి లోపల పూర్తి చేయాలని సంబంధిత తహశీల్దార్లకు ఆదేశించారు. రీ-సర్వే మరియు మ్యుటేషన్ ప్రక్రియలు ప్రజల భూమి హక్కులకు అత్యంత కీలకమైనవని పేర్కొన్న సబ్ కలెక్టర్, ప్రతి దశను బాధ్యతాయుతంగా, పారదర్శకంగా నిర్వహిస్తూ నాణ్యతతో కూడిన ఫలితాలు సాధించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను మరింత బలోపేతం చేసి, అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించి, పురోగతి నివేదికలను క్రమం తప్పకుండా ఉన్నతాధికారులకు అందజేయాలని సూచించారు. ఎక్కడైనా ఆలస్యం, నిర్లక్ష్యం లేదా లోపాలు గుర్తించిన పక్షంలో తక్షణమే సరిదిద్దే చర్యలు చేపట్టాలని, తప్పిదాలు పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి, రీ-సర్వే, పిజిఆర్ఎస్, మరియు ఇతర ప్రజా ప్రయోజన కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే వేణు సూర్య , శ్రీనివాస రాజు,డివిజన్ స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# రాస్తారోకోలో.. చిక్కుకున్న ఆదోని ఎమ్మెల్యే



**ఆదోని విద్య,డిసెంబర్ 18 ప్రభాతవార్త :**
రాష్ట్రవ్యాప్తంగా 10 మెడికల్ కాలేజీల ను పి పి పి విధానం ద్వారా ప్రైవేట్ వ్యక్తులకు దారాదత్తం చేయడాన్ని నిరీక్షిస్తూ ఆదోని మెడికల్ కాలేజీ వద్ద రాస్తారోకో నిర్వహిస్తున్న సందర్భంగా కర్నూలు వెళుతున్న ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి నీ చుట్టుముట్టిన కార్యకర్తలు నాయకులు గత ప్రభుత్వం మెడికల్ కాలేజీల పట్ల వ్యవహరించిన తీరును తాము అనుసరించమని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆమెని మరిచి మెడికల్ కళాశాలను ప్రైవేటు పరం చేయడం దుర్మార్గం అని పి పి విధానం ద్వారా 100 ప్రైవేటు వ్యక్తులు పరం చేయడం తగదని అసెంబ్లీలో ఈ విషయం ప్రస్తావించి పేద విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూడాలని ఎమ్మెల్యేను వారు కోరారు లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి విద్యార్థులు ఎంసెట్ ర్యాంకును సాధించిన మెడికల్ సీట్లో దొరక్క ఇబ్బందులకు గురవుతున్నారని అలాగే పేద మధ్యతరగతి ప్రజలకు వైద్య సేవలు కూడా ఈ ప్రైవేట్ విధానం ద్వారా దూరమవుతారని నాయకులు ఎమ్మెల్యేకు తెలిపారు పిపిపి విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య జిల్లా రైతు సంఘం నాయకులు కే తిమ్మయ్య ఏఐటిసి పట్ట ణ నాయక్ ఎంకప్ప ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి రాజీవ్ అజిత్ గౌడ్ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి షబ్బీర్ భాష విద్యార్థి నాయకులు శ్రీకాంత్ దస్తగిరి శేఖర్ రైతు సంఘం నాయకులు గోపాల్ పట్టణ సిపిఐ కార్యదర్శి వీరేష్ మండల కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు

# ఐదేళ్ల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు




**బేతంచర్ల డిసెంబర్ 18 ప్రభాతవార్త**
రాష్ట్రాన్ని పోలియో రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు పట్టణ గ్రామీణ ప్రాంతాలను తేడా లేకుండా ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయాలని అధికారులను ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశించారు. ఈనెల 21న జరగబోయే ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు తమ తమ చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు అనంతరం పోలియో చుక్కల గోడపత్రికలను అధికారులతో కలిసి ఆయన విడుదల చేశారు ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో రోడ్డు,రైల్వే,పోర్టు,విమాన అంతర్గత జలరవాణి వ్యయాన్ని పెంచుతాం

**నంద్యాల, డిశంబరు 18,ప్రభాతవార్త ప్రతినిధి :**
రాష్ట్రంలో రైల్వే రోడ్డు, పోర్టు విమాన, అంగర్గత జలరవానా అనుసందానము పెంచుతామని ఎర్నెస్ట్ యంగ్ ఇండియా ఎల్ఎల్ సంస్థ రాష్ట్రరోడ్డు, పెట్టు బడులు,మౌళిక వసతులు శాఖ మంత్రికి వివరించారు. గురువారు సచివాలయంలో మంత్రి బిసి చాంబరులో ఎర్నెస్ట్‌యంగ్ ఎల్ఎల్ పి సంస్థ బృందము కలిశారు. ఈ సందర్బముగా మంత్రి వద్ద లాజిస్టిక్ రంగ అబివృద్ది పై చర్చించారు. ఇప్పటికే అంద్రప్రదేశ్‌రాష్ట్రంలో లాజిస్టిక్ రంగాన్ని మరింత అబివృద్ది చేసేందుకు



ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సూచన మేరకు అంద్రప్రదేశ్ లాజిస్టిక్స్, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కార్పరేషన్ (ఏపిలింక్)ను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయనుందని మంత్రి ప్రతినిదులతో అన్నారు. తీర ప్రాంత అనుకూలతలను ఉపయోగించుకుని లాజిస్టిక్స్ వ్యయం తగ్గింపుకు సమగ్ర స్టేట్ లాజిస్టిక్స్ పాలసీలతో పలురాష్ట్రాల్లో తమ సేవలు అందిస్తోందని ఎర్నెస్ట్ యంగ్ ఇండియా ఎల్ఎల్‌పి సంస్థ బృందము అన్నారు. రాష్ట్రంలో రోడ్డు రైల్వే పోర్టు,విమాన, అంగర్గత జలరవానా అనుసందానము పెంచడము ద్వారా లాజిస్టిక్స్ వ్యయాన్నిఇ 6=8శాతానికి తీసుకురావడము ఎగుమతులు దిగుమతులు కనెక్టివిటికి పెంపొందించడము నైపుణ్యాబివృద్ది పెంచడము వంటి అంశాలపై దృష్టి సారిస్తామని మంత్రి బిసితో ప్రతినిదులు చెప్పారు.

# చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో పూర్ణాహుతితో.. ముగిసిన చండీ యాగం

**బనగానపల్లె డిసెంబర్ 18 ప్రభాతవార్త :**
శ్రీ చౌడేశ్వరి దేవత దేవస్థానం నందు గత మూడు రోజుల నుండి జరుగుతునటువంటి చండీ యాగం గురువారం. రోజు పూర్ణాహుతితో పరిసమాప్తి అయినది. అనంతరం గత కార్తీక పౌర్ణమి నుండి దీక్ష చేపట్టిన చౌడేశ్వరి అమ్మవారి భక్తులు అమ్మవారికి ఇరుముడి సమర్పించి దీక్ష విరమణ చేశారు. ఇందులో భాగంగా రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి శ్రీమతి ఇందిరా రెడ్డి పాల్గొని మొక్కులు చెల్లించుకోవడం జరిగింది. ఆలయ కార్యనిర్వహణాధికారి మరియు అసిస్టెంట్ కమిషనర్ నల్ల కాలువ శ్రీనివాస రెడ్డి మరియు ఆలయ చైర్మన్ పి. వి. నాగార్జున రెడ్డి ,ఆలయ కమిటీ మెంబర్స్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. పై కార్యక్రమాలు అన్నియు ఆలయ వేదపండితులు,అర్చకులు మరియు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రుత్వికులు నిర్వహించడం జరిగినది. కార్యక్రమం లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు సుమారు 2500 మందికి దేవస్థానం అన్నదానసత్రం నందు అన్న ప్రసాద వితరణ చేయడం జరిగినది. భక్తులకి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అసిస్టెంట్ కమీషనర్ ఎన్ శ్రీనివాస రెడ్డి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పీ.వీ కుమార్ రెడ్డి ఆలయ చైర్మన్ పీ.వీ. నాగార్జున రెడ్డి పర్యవెక్షించారు.



# వినియోగదారులకు అవగాహన ఉండాలి

**: సమస్యలు ఎదురైతే వినియోగదారుల ఫోరమ్‌లను ఆశ్రయించాలి**
**: జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ**




**కర్నూలు, డిసెంబర్ 18, ప్రభాతవార్త :**
వినియోగదారులు తమ హక్కులు, బాధ్యత లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం-2025 సందర్భంగా వారం రోజుల పాటు నిర్వహి స్తున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా గురువారం గాయత్రి ఎస్టేట్‌లోని గాయత్రి జూనియర్ కళాశాల నుండి కలెక్టరేట్ వరకు నిర్వహించిన వినియోగదారుల అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లా డుతూ, ఈ నెల 24న జాతీయ వినియోగ దారుల దినోత్సవాన్ని పురస్కరించు కుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వినియోగ దారుల్లో చైతన్యం పెంపొందించేందుకు వారం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాయని తెలిపారు. అందులో భాగంగానే ఈ ర్యాలీని నిర్వహించామని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా కళాశాలలు, పాఠశాలలు తదితర ప్రదేశాల్లో అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. వినియోగదారులు కొనుగోలు చేసే ప్రతి వస్తువు, సేవకు సంబంధించిన బిల్లులను తప్పనిసరిగా తీసుకోవాలని, మోసపూరిత ప్రకటనలు, అధిక ధరలు, నాణ్యత లేని వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఎదురైతే వినియోగదారుల ఫోరమ్‌లను ఆశ్రయించి న్యాయం పొందాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల ఫోరం న్యాయమూర్తులు కిషోర్ కుమార్, నారాయణ రెడ్డి, కౌసర్ బేగం, డిఎస్ఓ రాజా రఘువీర్, వినియోగదారుల ఫోరం సెక్రెటరీ శివ మోహన్ రెడ్డి, వినియోగదారుల అసోసి యేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు అవార్డు రావడం పట్ల హర్షం ..

**: అభినందనలు తెలిపిన టిడిపి నేత నరవ రమాకాంత్ రెడ్డి**



**పెద్దకడబూరు డిసెంబర్ 18 ప్రభాతవార్త :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వేల కోట్లు పెట్టుబడి తీసుకు వచ్చినందుకు గాను ఎకనా మిక్స్ టైమ్స్ ప్రకటించిన రి ఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు సీఎం చంద్రబాబు నాయుడును ఎంపిక చేయడం అభినందనీయమని టిడిపి రాష్ట్ర తెలుగు అధికార ప్రతినిధి నరవ రమకాంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఎకనామిక్స్ అవార్డు పొందిన ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన రాష్ట్రానికి 18 నెలలో 10 లక్షల 70 వేల కోట్లు పెట్టుబడులో తీసుకొచ్చారన్నారు భారీ పెట్టుబడులతో పాటు సంక్షేమ పథకాలను అమలు చేసిన నందుకు ఈ గౌరవం దక్కింద న్నారు గతంలో హైదరాబాదును ఐటి అబ్ గా తీర్చిదిద్దాడని నేడు తానే పెట్టుబడి పెట్టుకో వెళ్లి వేలకోట్లు పెట్టుబడులు తీసుకొచ్చిఖి సీఈఓ చీఫ్ మినిస్టర్ ఖి గా పిలవబడుతున్నారన్నారు 76 ఏళ్ల వయసులో కూడా రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు కష్టపడడం మనం చేసుకున్న అదృష్టం ఉన్నారు

# బంగారమ్మ అవ్వను.. దర్శించుకున్న.. గుడిసె కృష్ణమ్మ.



**ఆదోని డిసెంబర్ 18 ప్రభాతవార్త :**
ఆదోని మండలం గనేకల్ గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ బంగారమ్మ దేవర సందర్భంగా, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ బంగారమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా గుడిసె ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ,ఆదోని ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సమృద్ధిగా వర్ధిల్లాలని కోరుతూ శ్రీ బంగారమ్మ దేవతకు మనస్ఫూర్తిగా పూజలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేవర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య, ఎల్లప్ప సుంకన్న సవరయ్య బంగారు బాబు లక్ష్మన్న తిమ్మప్ప లక్ష్మయ్య, ఎక్స్ ఎంపీపీ మురళి ఓంకార్ సాదిక్ వలి లక్ష్మీనారాయణ రాజశేఖర్ నాగరాజ్ వెంకటేష్ భాస్కర్ మునిస్వామి వెంకటేష్ భరత్,శ్రీనివాస్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు 5జి పోన్లు పంపిణి చేసిన ఎమ్మెల్యే



**పత్తికొండ,డిసెంబరు 18,ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలకు మంజూరు చేసిన 5జి సెల్ పోన్లను పత్తికొండ నియోజకవ్గం ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ గురువారం ప్రాజెక్టు పరిధిలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్లాడుతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా స్త్రీలు, చిన్న పిల్లల సంరక్షణ కోసం ఐసిడిఎస్ ద్వారా అంగన్వాడీ కార్యకర్తలకు వారికి సహాయంగా ఉండడం కోసం ఆయాలను ఏర్పాటు చేసి మహిళలు శిశు సంక్షేమా అభివృద్ది కోసం ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. సెల్ పోన్ల ద్వారా ఎప్పటి కార్యక్రమాలు అప్పుడే పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ట్రైబల్ వెల్ఫేర్ మెంబరు వెంకటపతి, ఆర్డీవో భరత్‌నాయక్, తెలుగు యువత అధికార ప్రతినిధి బత్తిన లోక్‌నాథ్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రమోద్‌కుమార్‌రెడ్డి, సాంబశివారెడ్డి, రామనాయుడు, తిమ్మయ్య చౌదరి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు అంబికా, త్రివేణి, వినోద్‌కుమార్, సుధారాణి, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- వైద్యాధికారులు కిరణ్‌కుమార్, రంజితకుమారి**



**గడివేముల, డిసెంబరు 18, ప్రభాతవార్త;**
గడివేముల గ్రామంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఈనెల 21వ తేదీన నిర్వహించే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, సీహెచ్‌వోలు, అంగన్‌వాడీ టీచర్లు అందరూ కలిసి విజయవంతం చేయాలని వైద్యాధికారి కిరణ్‌కుమార్, రంజితకుమారి అన్నారు. గురువారం పల్స్‌పోలియో కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 0-5 సంవత్సరాల్లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. మండలంలో వంద శాతం పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతమయ్యేలా కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఎం, ఎంపీహెచ్‌ఎస్, ఎంపీహెచ్‌ఈఓ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఇద్దరు గంజాయి విక్రేతలు అరెస్టు

**నంద్యాల, డిశంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి :**
నంద్యాల పట్టణంలో గంజాయాఇ అమ్ముతున్న ఇద్దరికి అదుపులోకి తీసుకుని అరెస్టు చేశామని ఎయస్‌పి జావలి చెప్పారు. గురువారము అమె విలేకర్లతో మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని వై జంక్షన్‌ప్రధమ నంది అర్చి వద్ద వద్ద మద్యహ్నాము 1గంట సమయంలో గంజాయి విక్రయిస్తున్న షేక్ మునీరు బాషా వ్యక్తి అరకుకు చెందిన వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు తన షిఫ్ట డిజైను కారులో నంద్యాలకు తీసుకుని వచాఇ్చ తనకు వరుపకు తమ్ముడైన షేక్ మహబూబ్‌బాషా అనే వ్యక్తిఇస్తుండగా సమాచాఎరము రావడముతో దాడి చేసి అదుపులోకి తీసుకుని అరెస్టు చేశామని చెప్పారు. సదరు ముద్దాయి వద్ద నుండి 2.5కేజీ గంజాయి స్వాదీనము చేసుకుని ఇద్దరిన అరెస్టు చేశామని అమె చెప్పారు.




# అల్లుడితో కలిసి భర్తను.. హత్య చేసిన బార్య



**: పోలీసుల అదుపులో నిందాతురాలు బార్య**
**: పరారీలో అల్లుడు**

**నంద్యాల, డిశంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాల నందమూరి నగరులో దారుణం చోటు చేసుకుంది అల్లుడి సహాయతో ఏకంగా తనను కుట్టుకున్న భర్తను అతి దారుణంగా హత్య చేసిందని పోలీసులు చెప్పారు. నంద్యాల మున్సపాల్టి పరిదిలో ఉన్న నందమూరి నగరులో చాకలి, గుర్రప్ప బార్య పౌర్ణమి నివాసముంటున్నారు.అయితే కుటుంబ కలహాల నేపద్యములో బుదవారము రాత్రి గుర్రప్పను బార్య పౌర్ణమి అల్లుడు లింగమయ్య కలిసి హత్య చేశారని బందువులు పోలీసులకు చెప్పారు. దీనితో నిందితురాలు పౌర్ణమిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మరో నిందితుడు అల్లుడు అయినన లింగమయ్య పరారీలో ఉన్నట్లు పోలీసులు చెప్పారు.

వార్త
న్యూస్ కంట్రీబ్యూటర్లు కావలెను
జర్నలిజం పట్ల ఆసక్తి కలిగి ఇంటర్మీడియట్ కనీస విద్యార్హత కలిగిన అభ్యర్థుల నుండి కర్నూలు, నంద్యాల జిల్లా లోని.. క్రింది ప్రాంతాల్లో న్యూస్ కంట్రీబ్యూటర్లు విలేకరులు గా పని చేయుటకు దరఖాస్తులు కోరడమైనది.
న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన ప్రాంతాలు
- డొన్
- ఆత్మకూరు రూరల్,
- పాణ్యం
- చిప్పగిరి
- హాలహర్వి
- ఓర్వకల్
ఆసక్తి గలవారు ఈనెల 21 వ తేదీ ఆదివారం జరిగే ఇంటర్వ్యూకు హాజరు కాగలరు
పూర్తి వివరములకు సంప్రదించాల్సిన నెం : 9848387561
ADDRESS : VAARTHA UNIT OFFICE, INDUSTRIAL AREA - KALLURU ESTATE 518003